# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్

జిల్లా కార్యాలయము, బుడ్డప్పనగర్, అనంతపురం.

**శ్రీమతి అనితారామచంద్రన్, ఐ.ఎ.ఎస్.,**

**సంయుక్త కలెక్టర్ మరియు పదవీ రీత్యా కార్యనిర్వాహక సంచాలకులు**

**టెండరు నోటీసు నెం. మూవ్‌మెంట్ 5(1) 2011-12 స్టేజ్-II తేది: 7.2.2011**

ఈ క్రింద కనబరచిన మండల స్థాయి గోదాముల నుండి అనుబంధ మండలములలోని చౌకధరల దుకాణములకు ఆహారధాన్యాలు, పప్పుదినుసులు, వంటనూనెలు మొ॥గు నిత్యావసర సరుకులు రవాణా చేయు నిమిత్తం 2011-2012 సం॥నకు, స్టేజి-II కాంట్రాక్టర్ల నియామకానికై సీల్డు టెండర్లు కోరడమైనది. ఇందుకుగాను చెల్లించవలసిన ధరావత్తు సెక్యూరిటీ డిపాజిట్టు, బ్యాంక్ గ్యారంటీల వివరాలు దిగువ సూచించడమైనది.

| క్యాటగిరి | మండలస్థాయి గోదాము | ధరావత్తు సొమ్ము రూ॥ | నగదు(సెక్యూరిటీ) డిపాజిట్ రూ॥ | బ్యాంక్ గ్యారంటీ రూ॥ |
|---|---|---|---|---|
| ఎ. | ఓ.డి.చెరువు, గాండ్లపెంట<br>తనకల్, యాడికి | 50,000 | 1,00,000 | 1,50,000 |
| బి. | శింగనమల, గుంతకల్, సి.కె.పల్లి<br>కంబదూర్, పెనుకొండ, బుక్కపట్నం<br>కణేకల్, ముదిగుబ్బ, గోరంట్ల | 75,000 | 1,50,000 | 2,00,000 |
| సి. | అనంతపురం (రూరల్), అనంతపురం(అర్బన్)<br>తాడిపత్రి, గుత్తి, ఉరవకొండ, ధర్మవరం<br>కళ్యాణదుర్గం, కదిరి, రాయదుర్గం,<br>హిందూపురం, మడకశిర | 1,00,000 | 2,00,000 | 3,00,000 |

2) కాంట్రాక్ట్ కాలము 01.04.2011 నుండి 31.03.2012 వరకు ఉండును. ఏదేని కారణం వలన కాంట్రాక్టు 1.4.2011 తరువాత ప్రారంభమైనను, ముగింపు మాత్రము 31.3.2012 గా వుండును.

3) టెండరు ఫారములు, జిల్లా మేనేజర్ వారి కార్యాలయము పైన తెల్పిన చిరునామాలో **23-02-2011వ** తేదీ సాయంత్రము 5 గం॥ వరకు అమ్మబడును.

4) టెండర్లు దాఖలు చేయుట - పైన తెలిపిన కార్యాలయములో **24-02-2011 ఉ॥ 10.30 నుండి మధ్యాహ్నం 1.00 గం॥వరకు.**

5) టెండర్లు తెరచు తేది, సమయం మరియు స్థలము: **24-02-2011 వ తేదీ మధ్యాహ్నం 3.00గం॥, జాయింట్ కలెక్టర్, అనంతపురం వారిచే, రెవిన్యూ భవన్ నందు**

6) నియమనిబంధనలతో కూడిన టెండరు ఫారమును - అనంతపురం జిల్లా మేనేజర్ వారి కార్యాలయము నందు **రూ॥ 2,500/- లు (రెండువేల అయిదు వందల రూపాయలు మాత్రమే)** డిమాండ్ డ్రాఫ్ట్, జిల్లా మేనేజర్, ఎ.పి.యస్.సి.యస్.సి.యల్, అనంతపురం, వారి పేరు మీద అనంతపురంలో చెల్లుబాటు అగునట్లుగా తీసుకొని పొందవచ్చును. టెండరుఫారము వేరొకరికి బదిలీ చేయబడదు.

7) ప్రతి మండల స్థాయి గోదాముకు విడివిడిగా టెండరు దాఖలు చేయాలి. ప్రతి టెండరుతో పాటు పైన తెలిపిన విధంగా ధరావత్తు సొమ్మును "జిల్లా మేనేజర్" ఎ.పి.యస్.సి.యస్.సి.యల్, అనంతపురం, పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకు నందు అనంతపురంలో చెల్లుబాటు అగునట్లు డిమాండు డ్రాఫ్టు జతపరచవలెను. **ధరావత్తు డి.డి. జతపరచని టెండర్లు తిరస్కరించబడును.**

8) పూర్తిచేసిన టెండర్లు సీల్డు కవరులో వుంచి, మండలస్థాయి గోదాము పేరు విధిగా వ్రాసి దాఖలు చేయవలెను.

9) వైస్‌ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, ఆం.ప్ర. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, హైదరాబాద్ వారిచే రేట్లు ఆమోదము పొందిన తరువాత కాంట్రాక్టు నియామకము జరుపబడును. ఎటువంటి కారణము చూపకుండ మరియు ఎటువంటి ప్రకటన చేయకనే ఏ ఒక్క లేక అన్ని టెండర్లు రద్దు చేయుటకు జాయింట్ కలెక్టర్ & పదవి రీత్యా కార్యనిర్వాహక సంచాలకులు, అనంతపురం వారికి అధికారము కలదు.

10) టెండరు నియమ, నిబంధనలు, పూర్తి వివరాలు జిల్లా యొక్క వెబ్‌సైట్ **www.anantapur.gov.in** నందు పొంది టెండరులో నిబంధనల మేరకు పాల్గొనవచ్చును.

11) ఏ కారణము చేతనైనను పైన ప్రకటించిన తేదీలు సెలవు దినములుగా ప్రకటించబడిన యెడల మరుసటి పనిదినమున నిర్ణీత సమయమునకు జరుపబడును.

**తేది: 5. 2.2011**
**స్థలం: అనంతపురం**

జిల్లా మేనేజర్,
పౌరసరఫరాల సంస్థ

సంయుక్త కలెక్టర్ & పదవిరీత్యా
కార్యనిర్వాహక సంచాలకులు
అనంతపురం.